4 APR 2019

## వెలుగుల ప్రస్థానం

ఒక జాతరకు ఒక సంబరం
ఎన్నికలల సాకారం కోసమో
ఏ వెలుగుల ప్రస్థానం కోసమో
విలువల పాతర
ఏ నిచ్చెన మెట్ల అధిరోహాల కోసమో
ఏ చీకటి పొరలు కప్పుకొన్న విన్యాసం కోసమో
ఓటు హక్కంటే
చూపుడు వేలిపై ఒట్టి సిరా మరక కాదు,
చిత్త ప్రలోభాల తాత్కాలిక ఉపశమనాల ఓదార్పు కాదు
ముందుగా నిన్ను నీవు గెలుచుకో
నీ చూపు బంగరు భవితకు మార్గనిర్దేశం
నీ చైతన్యం నీ అవగాహన
అయిదేళ్ల బతుకుబాటకు పెట్టుబడి
ఓటు ప్రజాస్వామిక సమరానికి ఆయుధం
ఓటు సామాజిక పటిష్టతకు పునాది

– దాట్ల దేవదానం రాజు,
కళైమామణి, తెలుగురత్న
అవార్డుల గ్రహీత, ప్రముఖకవి,
విమర్శకుడు, రచయిత.

–న్యూస్‌టుడే, యానాం



పరీక్ష రాస్తున్న విద్యార్థులను పరిశీలిస్తున్న పరిపాలనాధికారి

## ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

యానాం, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు యానాంలో బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయి. మహాత్మగాంధీ ప్రభుత్వ హైస్కూల్, పండిట్ జవహర్‌లాల్ ప్రభుత్వ హైస్కూల్ (మెట్టకూరు), కామిశెట్టి పరశురామ వరప్రసాదరావు నాయుడు హైస్కూల్ (కనకాలపేట) పరీక్ష కేంద్రాల్లో 822 మంది పరీక్ష రాశారు. మహాత్మగాంధీ ప్రభుత్వ హైస్కూల్, కనకాలపేట సెంటర్లను పరిపాలనాధికారి శివరాజ్‌మీనా ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ పాల్గొన్నారు.

4 APR 2019

### హోల్‌సేల్ కిరాణా షాపులో
## అగ్ని ప్రమాదం

యానాం: యానాం పట్టణపరిధిలోని గొలగాబత్తులవారి వీధిలోని హోల్‌సేల్ కిరాణాషాపులో మంగళవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో లక్ష రూపాయల ఆస్తినష్టం సంభవించింది. స్టేషన్ ఇన్‌చార్జి ఎన్.నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. కిరాణావ్యాపారి ధూళిపూడి శ్రీనుకుచెందిన హోల్‌సేల్ కిరాణాషాపు లో మంగళవారం అర్ధరాత్రి వేళ మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించి అగ్నిమాపక దళానికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న యానాం అగ్నిమాపకదళ ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను పూర్తిగా అదుపులోనికి తీసుకువచ్చారు. షాపులోని కిరణాసామగ్రి, తినుబండారాలు, పొగాకు తదితర సామగ్రి పూర్తిగా దగ్ధమయింది. ప్రమాదానికి విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ కారణమని భావిస్తున్నారు. మంటలను అదుపుచేయడంలో స్టేషన్ ఇన్‌చార్జి ఎన్.నాగేశ్వరరావు, ఎల్ఎస్ జి.జానకిరామయ్య, సిబ్బంది వీరభద్రరావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

## పుదుచ్చేరి ఓటర్లు 9,73,410

యానాం: పుదుచ్చేరి పార్లమెంటు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 9,73,410 మందిగా నమోదయ్యారు. గతం ఓటర్లు కంటే అదనంగా 13,595 మంది నమోదయ్యారు. ఈ మేరకు బుధవారం పుదుచ్చేరి చీఫ్ ఎలక్టోరల్ అధికారి వి.కందవేలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం మీద 1.42 శాతం ఓటర్లు నమోదైందని తెలిపారు. ఇందులో 4,59,267 పురుషులు, 5,13,798మంది మహిళలు, 96మంది థర్డ్‌జెండర్స్, 249మంది సర్వీసు ఎలక్టోర్స్ నమోదయ్యారని తెలిపారు. ఇందులో 20,789మంది 18నుంచి 19 ఏళ్ల వయస్సు వారు ఉండగా వీరంతా తొలిసారిగా ఏప్రిల్ 18న జరిగే లోక్‌సభ ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. మొత్తం మీద పుదుచ్చేరిలోని 30 అసెంబ్లీ నియోజకవర్గాలలో 30వేల నుంచి 34వేల మధ్య ఓటర్లు ఉన్నారని తెలిపారు. అత్యధిక ఓటర్లు 40,793 విలియనూరు నియోజకవర్గంలో ఉన్నారని తెలిపారు. యానాం నియోజకవర్గంలో 36,562 మంది ఓటర్లు ఉన్నారని వారిలో పురుషులు 17,632, మహిళలు 18,921 మందితో పాటు 9మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని తెలిపారు.

4 APR 2019

4 APR 2019

## 6న నవోదయ ప్రవేశ పరీక్ష

మెట్టకూరు (యానాం),ఏప్రిల్ 3:మెట్టకూరులో గల జవహర్ నవో దయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్ష ఏప్రిల్ 6వ తేదీ శనివారం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఎం.అనురాధ తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టిక్కెట్లను కంప్యూటర్ సెంటర్‌ను నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు నేరుగా మెట్టకూరులో గల జవహర్ నవోదయ విద్యాలయంలో సంప్రదించాలని కోరారు. హాల్‌టికెట్‌లో తప్పులు సరిచేసేందుకు జవహర్ నవోదయ విద్యాలయంలో సంప్రదించాలన్నారు.వివరాలకు 9490655706, 9542191932, 9000599220లో సంప్రదించాలన్నారు.

## పరీక్షా కేంద్రాల తనిఖీ

యానాం, ఏప్రిల్ 3:నియోజకవర్గంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాలను బుధవారం యానాం పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తనిఖీ చేశారు.మహాత్మాగాంధీ బాలుర ఉన్నత పాఠశాలలో చివరి రోజు జరుగుతున్న పది పరీక్షల తీరును ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ పాల్గొన్నారు.